
స్ఫూర్తి

# విజయ విహారం.

శాంతి నారాయణ



నెలాఖరులో వరసగా మూడ్రోజులు పండగ శెలవులు రావడం వల్ల ఈరోజే జీతాలిస్తారని ఇంట్లో చెప్పి కాలేజీకి బయలుదేరాడు కేశవయ్య. పండగ రేపేనని ఇంటికి కావలసిన సరుకుల లిస్టుతోపాటు నాలుగు హ్యాండుబ్యాగులు భర్తచేతికి అందించింది భాగ్యమ్మ. వస్తువులన్నీ జాగ్రత్తగా చూసి తెమ్మని చెప్పింది. టైలర్ దగ్గరికెళ్ళి పిల్లల కొత్తబట్టలు తెమ్మనీ, పీరా సాయిబు దగ్గర మల్లెపూలు తీసుకు రావడం మరిచిపోవద్దనీ మార్కెట్టు దగ్గరికి వెళ్ళినప్పుడే మామిడాకులు తీసుకోమనీ, అరిటాకులు చీలిపోకుండా జాగ్రత్తగా తెమ్మనీ, 'శమీపత్రి' మరిచిపోవద్దనీ అదనీ ఇదనీ గుక్క తిప్పకొన

కుండా చెప్పింది భాగ్యమ్మ. ఎండకు ఎక్కువగా తిరగొద్దని కూడా చెప్పింది.

'నాన్నా, అట్లే యూక్స్ టైలర్ దగ్గరికెళ్ళి ఆయున డ్రెస్ కూడా తీసుకురండి. ఈరోజు సాయంకాలానికంతా ఆయనొస్తారు కదా' అంటూ కూతురు స్వప్న, అమ్మ చెప్పిన లిస్టులోనికి మరో నెంబర్ చేర్చింది.

పోలీస్ స్టేషనుకెళ్ళి సైకిలేమయినా దొరికిందేమో తెలుసుకొని రమ్మన్నాడు, రెండో కొడుకు నవీన్ ట్యూషన్‌కెళ్తూ, సైకిల్ మాటెత్తగానే కేశవయ్యకు బాధయింది. కొడుకు వైపు కోపంగా చూడసాగాడు.


కుమారుని అలక పాన్పులు చూల్లేక, భార్య రెకమెండేషన్స్ భరించలేక ఆంధ్రాబ్యాంకులో మిత్రుని సహాయంతో 'లోను' తీసుకొని మొన్న మొన్ననే కొత్త సైకిల్ తెచ్చాడు కేశవయ్య. అలాంటి సైకిల్ పోయిందన్న బాధకంటే తన పుత్రరత్నం కాలేజీకి 'పంగనామం' పెట్టి మ్యాట్నీకి వెళ్ళి సైకిల్ పోగొట్టి రావడం మనసుకు చాలా నొప్పి కలిగించింది. కుమారుడేదో వెధవపని చేశాడని చూస్తూ చూస్తూ సైకిల్ని వొదులుకోలేక పోలీస్‌స్టేషనుకెళ్ళి కంప్లైంట్ చేశాడు కేశవయ్య. చేశాడేగానీ ఇంటికీ పోలీస్ స్టేషనుకూ తిరిగితిరిగి బాధపడిందే తప్ప ఫలితం లేకపోయింది. కానీ పోయిన సైకిల్ దొరుకుతుందన్న ఆశమాత్రం అతనిలో చావలేదు. అందుకే సైకిల్ మాటెత్తగానే అతనికి కొడుకు మీద కోపమొచ్చింది.

కేశవయ్య కొడుకునయితే కోపంగా చూశాడేగానీ మనసులో మాత్రం పోలీస్‌స్టేషన్‌కెళ్ళి ఒకసారి విచారించి రావడం మంచిదనుకున్నాడు. దానికి తోడు భార్య తన పుత్రరత్నానికి వకాల్తా పుచ్చుకొని మరీమరీ చెప్పింది సైకిల్ విషయం గురించి. ఇక తప్పదనుకున్నాడతడు.

ఇంటిగుమ్మంలో నుంచీ బయటకొచ్చాడు కేశవయ్య. ట్యూషన్‌కెళ్ళిన చిన్నకొడుకూ చిన్న కూతురూ యెదురొచ్చారు. ఆడుకునే కారు తెమ్మని వొకరూ బొమ్మలు తెమ్మని మరొకరూ తండ్రికి చెరొకపక్కన చేరి గోముగా అడిగారు. సరేనంటూ తలవూపి బయలుదేరాడు కేశవయ్య.

పండగ లిస్టు పెద్దదయింది. అంతకంటే పెద్దగా అతని మనసులో అప్పుల లిస్టు కనిపించసాగింది. సుదీర్ఘంగా ఆలోచిస్తూ కేశవయ్య, సైకిల్‌షాపులో బాడుగ సైకిల్ తీసుకొని కాలేజీ దగ్గరి కెళ్ళాడు.

గుమాస్తా ఇచ్చిన జీతం డబ్బులు లెక్కబెట్టుకున్నాడు కేశవయ్య. యాభై రూపాయలు తక్కువుంది. మరీ రెండోసారి లెక్కపెట్టుకోసాగాడు. పక్కనున్న ఇంగ్లీషు లెక్చరర్ నవ్వుతూ, తెలుగుసార్ చాలా శ్రమపడుతున్నట్లున్నారు.



శాంతి నారాయణ

మళ్ళీ ఎంచనవసరం లేదులెండి. యాభై తక్కువుంటుంది' అని అన్నాడు. ఎందుకన్నట్లు ఆశ్చర్యంగా చూశాడు కేశవయ్య.

'ఇవి దసరా జీతాలు కదాసార్' అంటూ నంగిమొహం పెట్టాడు గుమాస్తా.

విషయమేమిటో అర్థంకాక ప్రశ్నముఖం పెట్టాడు కేశవయ్య.

'మీకు తెలియందేముంది సార్? సబ్ ట్రెజరీ వాళ్ళు దసరా ఇనాముగా వొక్కొక్క వుద్యోగస్తునికి ఇరవైఅయిదు ఫిక్స్ చేసినారు. మిగిలిన ఇరవై అయిదులో మన పీవన్లకు పది అనీ, మా గుమాస్తాలకు పదైదనీ మీ లెక్చరర్సే నిర్ణయించినారు సార్' వివరణ ఇచ్చాడు గుమాస్తా.

'ట్రెజరీ వాళ్ళకు ఇనాములు ఏమిటండీ? నేనెప్పుడూ వినలేదే! రెగులర్ బిల్స్ తప్ప, ఇంకేవిధమయిన బిల్స్ పాస్ చేసినా వాళ్ళ 'మామూలు' వాళ్ళకు ఇస్తున్నాం గదా, మళ్ళీ ఇప్పుడు ఈ దసరా మామూలేమిటి? అంటూ గట్టిగా నోరుచేశాడు కేశవయ్య.

మీరు పల్లెటూళ్ళలో జిల్లాపరిషత్ హైస్కూల్స్‌లో పనిచేసి వచ్చారు కాబట్టి మీకు తెలీదుగానీ ఇది ఇక్కడ తప్పని మామూలుసార్. బహుశా టవున్లో ఇది మీకు మొదటి 'దసరా ఇనాము' అనుకుంటాను. ఇప్పట్నుండి అలవాటయిపోతుంది లెండి. ...... పైగా ఈనెల జీతాలు ముందుగా ఇస్తున్నారు కదాసార్. నాలుగు రోజులు ముందుగా ఇవ్వడమంటే మాటలా? అందుకని వాళ్ళ సేవానిరతికి 'ఇనాము' ఇవ్వకుంటే ఎలాగండీ? అంటూ ఇంగ్లీషు లెక్చరర్ సాగదీశాడు ఎగతాలిగా.

'అడుక్కు తినడానికి మంచిపేరే పెట్టినారండీ. ఈదేశంలో ' పండుగలు ఇందుకోసమే వస్తాయేమో' అని గుమాస్తావైపు హేళనగా చూశాడు కేశవయ్య.

గుమాస్తా కుళ్ళిపోయాడు. వాళ్ళ ఎత్తిపొడుపు మాటలు గుండెలో గుచ్చుకోసాగాయి. సూటిగా వాళ్ళ మొహాల్లోకి చూల్లేక యెదురుగా మూల కూర్చున్న జూనియర్ గుమాస్తా వైపు చూస్తూ కాసేపు గొనిగాడు. 'అయినా మంచితనానికి కాలం లేదులెండి. మిగతా ఆఫీసులకెళ్ళి చూస్తే ఆ గుమాస్తాలు ఎట్లున్నారో తెలుస్తుంది.... ఏ పనీ పెండింగు లేకుండా చేస్తున్నాం. రొటీన్‌గా ఇంక్రిమెంట్లు శాంక్షన్ చేస్తున్నాం. మెడికల్ లీవులు గ్రాంట్ చేస్తున్నాం.... ఏ పని పెండింగుందో చెప్పండి? మొన్న పే ఫిక్సేషన్ అరియర్స్ వొక్కొక్కరు వేలువేలు తీసుకుంటిరి. మాకేమయినా ఇవ్వండని అడిగితిమా? సంవత్సరానికోసారి పది, పదైదు రూపాయలు పండగ ఇనాము ఇవ్వడానికి ఎన్నిమాటలండీ?....... మీకంత కష్టంగా వుంటే, ఇదిగో మీ డబ్బు మీరు వాపసు తీసుకోండి. ఆ ట్రెజరీ వాళ్ళతో ఏదో చెప్పుకుంటాం' అంటూ గుమాస్తా కోపంగా యాభైరూపాయలు టేబుల్ మీద పడేశాడు.

కేశవయ్య ఈ పరిణామానికి కాస్త ఇబ్బంది పడ్డాడు. గుమాస్తాతో తగాదా పెట్టుకోవడం మంచిది కాదనుకున్నాడు. అయినా ఎవరికీ లేని దురద తనకొక్కనికే యెందుకనిపించింది. తోటి ఉపాధ్యాయులందరూ ఏదో ప్రాణాలు పోతున్నట్లు, గుమాస్తాల దయాదాక్షిణ్యాల మీదనే బతుకుతున్నట్లు దిగజారి పోవడం బాధనిపించింది అతనికి. ఆ బాధను మనసులోనే దిగమింగుకొని రాని నవ్వును ముఖం మీదికి తెచ్చుకున్నాడు. 'మీకిస్తున్నందుకు బాధపడడం లేదు సుగ్రావ్, వాళ్ళకు జీతం కంటే గీతమే ఎక్కువకదా, మళ్ళీ ఈ అడుక్కు తినడాలు ఎందుకూ?' అంటూ టేబుల్ మీదున్న యాభై రూపాయలు నోటును గుమాస్తా వైపు జరిపి బయటికి నడిచాడు కేశవయ్య.

ఆఫీసురూములో పరిస్థితి ఆవిధంగా మారినందుకు అతని మనసంతా 'గజిబిజి' గా తయారయింది. జేబులో పెట్టుకున్న డబ్బుల్ని భద్రంగా సర్దుకుంటూ సైకిలెక్కాడతడు.

కేశవయ్య మనసులో అప్పుల లిస్టంతా కనిపిస్తూవుంది. దానికెదురుగా జేబులో వున్న డబ్బుల ఫిగర్ వెక్కిరిస్తూవుంది. జిపియఫ్ లోను కంతూ, ఇన్సూరెన్సు ఇన్‌స్టాల్‌మెంటూ, ఉగాదికి తీసుకున్న పండగ అడ్వాన్సుకు చెందిన కటింగూ, అవీఇవీ అన్నీపోనూ రెండువేలు జేబులోనికొచ్చింది. ఈ చివరినుంచీ మొదలుపెట్టి ఆ చివర ఇల్లు చేరుకునేసరికి ఎంతమిగులుతుందో యేమో! అనుకుంటూ ముందుకు పోతున్నాడతడు.

బాడుగ సైకిల్ తొక్కుతున్న కేశవయ్యకు



విజయవాడ పాతబస్తీలో ఓ సిన్మాహాలుంది (అది ఇప్పటికీ, ఉంది లెండి) ఒకప్పుడు దాన్లో ఎక్కువ ఇంగ్లీషు సిన్మాలు మాత్రం వేస్తూఉండే వారు.

ఆ హాలు యజమానిది ఓనామల కాలం చదువులయినా. అయినా శ్రద్ధగా దగ్గరుండి కథ చదివించుకొని సందర్భానుసారంగా ఆ ఫిల్ము పేర తెలుగులోకి తర్జుమా చేసి పోష్టర్లమీద, పేపర్లమీద పబ్లిసిటీ చేసేవాడు. ఓసారి వార్నర్ బ్రదర్స్‌వారి "ఓ మైసన్" అనే ప్రముఖ చిత్రం వచ్చింది. దానికి ఆయన గారి ఆంధ్రీకరణ "ఓరి! నా కొడకా!" అని

పుత్రరత్నం పోగొట్టిన సైకిల్ గుర్తొచ్చి పోలీస్ స్టేషన్‌వైపు వెళ్ళాడు.

'నమస్తే సార్, రండి రండి ------ మీకోసమే వస్తామనుకున్నాను' అంటూ కానిస్టేబుల్ రంగస్వామి కేశవయ్యను సాదరంగా ఆహ్వానించాడు. అతని ఆప్యాయతను చూసిన కేశవయ్యకు సంతోషమయింది.

'సైకిల్ దొరికిందేమో, లేకుంటే రంగస్వామి తనకోసం ఎందుకు రావాలనుకుంటాడు? ...... అయినా ఈ మధ్యలో పోలీస్ డిపార్ట్‌మెంట్ బాగానే పనిచేస్తున్నట్లుందిలే' అనుకుంటూ సైకిల్‌దిగి, 'నాకోసం రావాలనుకున్నారా, యేంసార్? సైకిలేమయినా దొరికిందా?' అని ఆదుర్దాగా అడిగాడు కేశవయ్య.

'మీ సైకిల్ ఎక్కడికి పోతుంది సార్? తప్పకుండా దొరుకుతుంది. దొరక్క పోతే వొదుల్తామా? మేము పోలీసోళ్లం సార్, ఏదయినా మాదృష్టిలో పడిందా దాని అంతు చూసేవరకూ నిద్రబోం. సైకిల్ ఎక్కడుండేదీ ఇన్ఫర్మేషన్ తెలుసుకున్నాం లెండి. తీసుకురాగానే మీకు తెలుపుతాం ' చాలా గట్టిగా చెప్పాడు రంగస్వామి.

కేశవయ్య మనసులో సంతోషపు పొంగు తగ్గింది. సైకిల్ గురించి ఆచూకీ తెలిసిందన్న అతని మాటలమీద నమ్మకం కలగడం లేదు. ఏమిలేకనే రంగస్వామి తనకోసం ఎందుకు రావాలనుకున్నాడో అతనికర్థం కాలేదు. ఇందులో ఏదో తిరకాసు వుందనుకొని, 'మరి నాకోసం ఎందుకు రావాలనుకున్నారు' అని అడిగాడు.

ఏం సార్, అట్లా మాట్లాడుతారు? మీకోసం నేను రాకూడదా? మీరు చదువు చెప్పేవాళ్ళు. అందరికీ గురువులు సార్. పైగా మీరిప్పుడు న్యాయంకోసం మాస్టేషన్‌కొచ్చిన క్లైంట్. మీకూ మాకూ తప్పుతుందా సార్?' రంగస్వామి చాలా చాకచక్యంగా మాట్లాడాడు.

కేశవయ్య ఇరకాటంలో పడ్డాడు. ఏమి మాట్లాడాలో దిక్కుతోచలేదు. బురదగుంతలో చిక్కుకున్నట్లనిపించింది. వ్యవహారమేదో లోతుగా వున్నట్లుంది. త్వరగా వెళ్ళిపోవడం మంచిది - అనుకొని రాని నవ్వును బలవంతంగా పెదవులమీదికి తెచ్చుకొని, 'మీ అభిమానానికి చాలా థ్యాంక్స్ సార్. ఏదో విధంగా సైకిల్ విషయంలో కాస్త గట్టిగా సహాయం చెయ్యండి, మీ మేలు మరిచిపోలేను.......' వెళ్ళొస్తాను సార్' అంటూ బయటికి రాబోయాడు కేశవయ్య.

కేశవయ్యకు ఆశ్చర్యమయింది. మున్సిపాలిటీ వీధులూడ్చే వాళ్ళో, ఆఫీసు పీవన్లో అలగా జనమో దసరా ఇనాము అడగడంలో అర్థముంది. కానీ పోలీసోళ్ళు తనలాంటి అయ్యవార్లను ఇనాము అడగడం ఇంతకుముందెప్పుడూ చూల్లేదు. తనకు తెలీకుండా కాలమెంతో మారిపోయిందనుకున్నాడు. బురదలో కాలు పెట్టిన తర్వాత కడుక్కోక తప్పదు. ఏమయినా పోలీసు వాళ్ళతో వ్యవహారం, కొంతయినా ఇవ్వకపోతే కష్టం. పైగా సైకిల్ విషయంలో వాళ్ళ సహాయం అవసరం.

'సార్ సార్, వుండండి సార్ ------ మాటల్లో పడి అసలు విషయం మరిచేపోయాను. దసరా పండగ రేపేసార్. ఏదో మాకిచ్చేది ఇచ్చిపోతే సంతోషిస్తాం' అంటూ నసిగాడు రంగస్వామి.

కేశవయ్యకు ఆశ్చర్యమయింది. మున్సిపాలిటీ వీధులూడ్చే వాళ్ళో, ఆఫీసు పీవన్లో అలగా జనమో దసరా ఇనాము అడగడంలో అర్థముంది. కానీ పోలీసోళ్ళు తనలాంటి అయ్యవార్లను ఇనాము అడగడం ఇంతకు ముందెప్పుడూ చూల్లేదు. తనకు తెలీకుండా కాలమెంతో మారిపోయిందనుకున్నాడు. బురదలో కాలు పెట్టినతర్వాత కడుక్కోక తప్పదు. ఏమయినా పోలీసువాళ్ళతో వ్యవహారం, కొంతయినా ఇవ్వకపోతే కష్టం. పైగా సైకిల్ విషయంలో వాళ్ళ సహాయం అవసరం.

చాలా ఇబ్బంది పడుతూ పది రూపాయలు ఇవ్వబోయాడు కేశవయ్య. 'అదేమిటి సార్, యాభైకి తక్కువ ఎవరితోనూ తీసుకోలేదు. దసరా ఇనాముల వేలం పాట మాగ్రూపువాళ్ళు యాభై వేలకు పాడినారు సార్. పండగయిన మరుసటిరోజే మేము స్టేషనుకు యాభైవేల రూపాయలు కట్టాల. అందుకే మావాళ్ళందరూ వసూళ్లకు పోయినారు. మీలాంటి వాళ్ళు అర్థం చేసుకొని ఇస్తారనే ధైర్యంతో వేలం పాడినాము సార్......... అట్ల చెయ్యకండి. యాభై ఇవ్వండి' అంటూ డిమాండ్ చేశాడు కానిస్టేబుల్.

'అయ్యో, యాభై రూపాయలంటే వాచేతకాదు సార్. నేను సామాన్యమైన తెలుగు లెక్చరర్ని. దయచేసి ఏమీ అనుకోకండి' అంటూ కేశవయ్య ఇరవైఐదు రూపాయలు అతని చేతిలో పెట్టాడు. ఆ డబ్బును రంగస్వామి తటాలున తీసుకొని జేబులో పెట్టుకొని, సైకిల్ తప్పక దొరుకుతుందని మరోసారి ధైర్యం చెప్పి పంపాడు కేశవయ్యను.

సైకిలెక్కివో పెద్ద నిట్టూర్పు విడిచాడు కేశవయ్య. సైకిల్ పోగొట్టిన అడ్డగాడిదనూ, స్టేషన్‌కెళ్ళి రండని చెప్పిన భార్యనూ, దొంగల్నీ, పోలీసుల్నీ మనసులో తిట్టుకుంటూ బజారు వైపు వెళ్ళాడు కేశవయ్య.

బట్టలషాపు వోనర్ ప్రకాష్, కేశవయ్యకు ప్రియశిష్యుడు. షాపు దగ్గరికి వస్తున్న గురువును సాదరంగా అందమయిన సీటు మీదికి ఆహ్వానించి తాను పక్కకు జరిగాడు. కాఫీ తెమ్మని గుమాస్తాకు ఆర్డరిచ్చాడు. శిష్యుని వాత్సల్యానికి పొంగిపోతూ పరుపుమీద కూర్చొని గుండ్రని దిండుకు ఆనుకున్నాడు కేశవయ్య. అట్లా కూర్చోవడం వో మంచి అనుభూతి అతనికి.

జూనియర్ కాలేజీ లెక్చరర్‌గా ప్రమోషన్



సుబ్బారావుగారికి జ్వరం వచ్చింది

ఆయన భార్య ఆపక్కనే కూచుని సపర్యలు చేస్తోంది.

"ఏమిటమ్మా!" జ్వరం తగ్గలేదా! నేనిచ్చిన మందు సరిగ్గా వేసుకొంటున్నాడా సుబ్బారావు అంటూ వచ్చాడు డాక్టర్‌గారు.

"వేసుకోకేం" డాక్టర్‌గారూ -- వద్దంటే వినకుండా ఒక్కసారే సీసా సీసా అంతా తాగేసారండీ" అంది ఆయన భార్య.

"ఏమిటి సుబ్బారావూ అంతతొందర!" అన్నాడు డాక్టర్‌గారు.

'ఏం చెయ్యనండి మరి - సీసా బిరడా ఈవిడ ఎక్కడోపారేసింది' సుబ్బారావుగారు మూలిగారు.

మీద కేశవయ్య టౌనుకు వచ్చి ఇంకా సంవత్సరమయినా నిండలేదు. అంతలోనే ఎంతో మంది స్నేహితులూ, గౌరవంగా అభిమానించే శిష్యులూ శిష్యురాండ్రూ ఏర్పడడం అతని కెంతో ఆనందాన్ని కలిగిస్తుంది. గురుశిష్య సంబంధాలు పూర్తిగా తగ్గిపోతున్న ఈకాలంలో తనకు ఈమాత్రం గౌరవం లభించడం ఆశ్చర్యమే అనిపిస్తుంది. అయితే విద్యార్థులను ఆకట్టుకునే విధంగా స్నేహపూరితమయిన వాతావరణం కల్పించుకొని ఉపాధ్యాయుడు పాఠాలు చెప్పితే విద్యార్థులు ఏకాలంలోనయినా గౌరవిస్తారని అతనికి బాగా తెలుసు. ప్రకాష్ తన టీచింగును గురించి ప్రస్తావించినప్పుడు ఆ విషయమే చెప్పాడు కేశవయ్య. గురుశిష్యులిద్దరూ అవీ ఇవీ ఎన్నో విషయాలు మాట్లాడుకున్నారు.

కేశవయ్య, అనుకున్నదాని ప్రకారం పండగ బట్టల ఖాతాకుగానూ అయిదు వందల రూపాయలు ప్రకాష్ చేతికిచ్చి 'జమ' రాయించాడు.

కాఫీ తాగుతూ, పోలీసు వాళ్ళ దసరా వేలం పాటను గురించి కేశవయ్య చాలా ఆసక్తిగా శిష్యుణ్ణి అడిగాడు. గురువుగారి అమాయకత్వానికి నవ్వుతూ ప్రకాష్ ఆ కథాకమామిషు సూక్ష్మంగా చెప్పాడు.

'దసరా ఇనాములు వసూలు చేసే విషయంలో ఇన్స్పెక్టర్, పోలీసు వాళ్ళకు పోటీ పెడతారు. పోలీసులందరూ రెండు వర్గాలై దసరా మామూళ్ల కోసం వేలం పాడుతారు. ఏ వర్గం వాళ్ళు ఎక్కువ వేలం పాడుతారో ఆవర్గం వాళ్ళు ఆ డబ్బును రకరకాలుగా వసూలు చేసి పోలీస్‌స్టేషనుకు అందజేస్తే దాన్ని అందరూ పంచుకుంటారు. వేలం పాడిన దానికంటే ఎక్కువ వసూలు చేసుకున్నదంతా ఆవర్గానికే చెందుతుంది. ఈసారి పోలీస్‌స్టేషన్ (టౌను) దసరా ఇనాముల వేలం పాట యాభైవేల రూపాయలు.'

అంతావిని ఆశ్చర్యపోయాడు కేశవయ్య. ఈ తతంగమంతా పెద్ద దోపిడీలాగా కనిపించింది అతనికి. కాఫీగ్లాస్ కిందబెట్టి బరువుగా నిట్టూరుస్తూ 'అంతా పాళెగాండ్ర రాజ్యమయిందప్పా, ఏం జేస్తాం' అంటూ బయటికి నడిచాడు. మందుల షాపులో ఇవ్వవలసింది ఇచ్చి ఆంధ్రా బ్యాంకు వైపు వెళ్ళాడు కేశవయ్య.

బ్యాంక్ దగ్గర కేశవయ్యను చూడగానే బ్యాంక్ మెసెంజర్ 'రండి సార్, రండి సైకిల్ లోను కడతారా? ఇప్పుడు నాలుగో కంతు అనుకుంటాను' అంటూ దగ్గరికొచ్చాడు. అవునన్నట్లు అతడు తలూపాడు. ఇన్‌స్టాల్‌మెంటు కట్టవలసిన స్లిప్ మెసెంజరే భర్తీ చేసి కేశవయ్యతో సంతకం చేయించుకొని, రెండు వందల రూపాయలు ఇప్పించుకొని కౌంటర్ లోపలికి వెళ్లాడు. బ్యాంక్ రద్దీగా వుంది. కేశవయ్య బెంచీ మీద కూర్చొని కౌంటర్‌వైపు చూస్తున్నాడు.

'యెపుడొచ్చినా మెసెంజర్, పాపం తన మీద ఎంతో గౌరవం చూపి పదినిమిషాల్లో తన పనిచేసి పంపుతాడు. అప్పుడేదో పేరు చెప్పాడు, నా మతిమరుపు మండా, జ్ఞప్తికే రావడం లేదు. చాల మంచి పిల్లవాడి లాగా వున్నాడు.' కేశవయ్య మనస్సు కృతజ్ఞతా భావంతో నిండిపోయింది.

మెసెంజర్ డబ్బులు కట్టిన రసీదు తెచ్చి కేశవయ్య చేతికి ఇచ్చాడు. మాటలతో పాటు ముఖం నిండా కృతజ్ఞత వ్యక్తం చేసి బయటకి నడిచాడు కేశవయ్య. మెయిన్ డోర్ వరకూ మెసెంజర్, తనను అనుసరించి రావడం గమనించి అతని ముఖంలోకి చూశాడు. ఏదో అడగాలన్న తపనా, అడగలేని బిడియమూ అతని ముఖంలో కనిపించాయి. వాటిని అర్థం చేసుకొని అనాదరం చేయలేకపోయాడు కేశవయ్య. ఇబ్బంది పడుతూ పది రూపాయలనోటు తీసి వాని చేతిలోపెట్టి, ఆరిపోతున్న పెదవులు తడుపుకుంటూ బయటకి వచ్చి సైకిల్ ఎక్కాడు.

సైకిల్ ఫైనాన్స్ కార్పోరేషన్ వైపు మళ్ళింది. ముందు చక్రం పోనంటూ వుంది. వెనక చక్రం పొమ్మంటూ వుంది. శరీరంలో ఏదో నిస్సత్తువ చోటు చేసుకుంటూ వుంది. పోనుపోనూ సైకిల్ గమనం మందగిస్తూ వుంది.

నమస్కారం సార్. మీకోసమే వస్తున్నాను. మీరు లాస్ట్‌మంత్ కట్టవలసిన కంతు కట్టలేదని మామేనేజర్ నా వీపులెక్కుతున్నాడు సార్. అయితే మిమ్మల్ని గురించి బాగా చెప్పి ఆయన గారిని వొప్పించినానులెండి. ఈ నెల కూడా ఇబ్బందిగా వుంటే చెప్పండి, నేను చూసుకుంటాను'. అంటూ బాలాజీ కార్పోరేషన్ గుమాస్తా మాట్లాడించాడు దార్లో.

'లేదయ్యా, ఈనెలదీ, లాస్ట్‌మంత్‌దీ కట్టేస్తాను. కట్టకుంటే నాకే బరువు కదా' అంటూ గుమస్తా వెంట కార్పోరేషన్ కెళ్ళాడు కేశవయ్య. కూతురు పెళ్ళికని తీసుకున్న 'అప్పుబాపతు' రెండు నెలల కంతు కట్టాడు. పోయిన నెల కంతు కట్టనందుకు పెనాల్టీగా నూర్రుపాయలు కట్టమన్నాడు మేనేజర్. అప్పు తీసుకున్నప్పుడు తనకు ఇదంతా చెప్పలేదే అని గొణిగాడు కేశవయ్య. మేనేజర్ 'రూల్స్' తీసి చూపించాడు. అతను నిరుత్తరుడై గుమాస్తా వైపు చూశాడు. అతని ఇబ్బందిని గమనించిన గుమాస్తా మేనేజర్‌తో సర్దిచెప్పాడు. మినిమమ్ ఇంటరెస్టుగా ముప్ఫై రూపాయలు కట్టమన్నాడు మేనేజర్. కేశవయ్య కిక్కురుమనకుండా చెల్లించి బయటికొచ్చాడు. తన వెనకాలే వదలకుండా గుమాస్తా రావడం గమనించిన కేశవయ్య తనంతకు తానుగానే పదిరూపాయల నోటు తీసి 'దసరా మామూలు' ఇమ్మంటావా? అంటూ అతని చేతిలో పెట్టాడు. గుమాస్తా నమస్కారం చేసి వెనుదిరిగాడు. కేశవయ్య యధారీతిగా తన అప్పుల ప్రయాణం కొనసాగించాడు.

పోస్టాఫీసు దగ్గర పోస్టుమాన్ నరసప్ప కనిపించి కవరొకటి చేతికందించాడు. నరసప్ప, టపాలు ఏదొచ్చినా దగ్గరికి వచ్చి నిండుగా నమస్కారం చేసి వచ్చిన టపాలు వినయంగా అందించి మరీవెళ్తుంటాడు.

కేశవయ్య కవర్ విప్పి చదివాడు. అనంతపురంలో బియస్సీ చదువుతున్న పెద్ద కొడుకు

"నేను రేపు రాజమండ్రీ వెళుతున్నాను" అన్నాడు నటుడు పద్మనాభం డైరెక్టర్ పి.పుల్లయ్య గారితో

"అయితే అర్ధాంగిని " మట్టుకు తప్పకుండా చూడు అన్నారాయన

ఆయన దర్శకత్వంలో సావిత్రి హీరోయిన్‌గా నటించిన చిత్రం అది

చూడ్డం ఏమిటండీ! వెంట పెట్టుకొనే వెళుతున్నానుగా అన్నాడు పద్మనాభం



రాశాడు. ట్యూషన్లు వున్నాయనీ, పండగకు రావడం వీలు కాదనీ, ఖర్చులకు రెండువందలు డబ్బు పంపమనీ తెలిపాడు. కేశవయ్య బరువుగా నిట్టూరుస్తూ పక్కకు చూశాడు. నరసప్ప అక్కడే నిలబడి మవునంగా వినయంగా తన ముఖంలోకి చూస్తున్నాడు. ఎండలో చెమటకు తడిసిపోయి బరువుగా ఉత్తరాల సంచి భుజాన తగిలేసుకున్న అతన్ని చూసి జాలి పడ్డాడు కేశవయ్య. విషయం అర్థమయింది. 'ఏం నరసప్పా, దసరా ఇనామా?' అని అడిగాడు.

తన మనోభావాన్ని అర్థం చేసుకున్న కేశవయ్య పెద్ద మనసుకు లోలోపల కృతజ్ఞతలు తెలుపుకుంటూ ముఖం నిండా సంతోషం నింపుకున్నాడు నరసప్ప. 'పెద్దవాళ్ళు తమకన్నీ తెలుసు'నంటూ తలమీదున్న టోపీ సర్దుకున్నాడు. కేశవయ్య అతని చేతిలో ఐదురూపాయలు పెట్టి సైకిల్ ఎక్కాడు.

కరెంటు ఆఫీసులో 'కరెంట్ బిల్ ' కట్టి వరండాలోకొచ్చాడు కేశవయ్య. అతన్ని చూడగానే 'హెల్పర్' దగ్గరికొచ్చి వో పెద్ద కాగితాన్ని చేతికిచ్చాడు. దాని పైభాగంలో హెడ్డింగ్ పెద్దక్షరాలతో 'దసరా ఇనాముల పట్టం' అని రాసి వుంది. చూడగానే కేశవయ్యకు ఆశ్చర్యమయింది. ఇంతుకుముందెప్పుడూ ఇటువంటి అనుభవం లేదు. అరక్షణం ఆలోచించాడు. కరెంటు వాళ్ళు అలిగితే కలిగే అనర్థాలను వూహించుకున్నాడు. మారు మాట్లాడకుండా ఇరవై ఐదు రూపాయలు పేపరు మీదుంచి తలొంచుకొని ముందుకు వెళ్ళాడు.

కొంతమంది సైకిళ్ళు తొక్కుకుంటూ కేశవయ్య ముందుకొచ్చారు. అన్ని సైకిళ్ళకూ కాషాయవస్త్రం జెండాలు కట్టుకున్నారు. నదుములకు రిబ్బన్లు చుట్టుకున్నారు. అందులో కొంతమంది తన విద్యార్థులు కూడా వున్నారు.. దాదాపు అన్నీ పరిచయ ముఖాలే. అందరూ నమస్కారం చేసి సైకిళ్ళు దిగారు. కేశవయ్య ప్రతి నమస్కారం చేస్తూ సైకిల్ దిగాడు. అతని చేతికి ఒక చిన్న కరపత్రం ఇచ్చారు. రావణ దహనోత్సవం, రామలీల మొదలయిన కార్యక్రమాలు దసరా పండగరోజు నిర్వహిస్తున్నట్లు అందులో వుంది. కేశవయ్య అంతా చదువుకొని తప్పక కార్యక్రమాలకు వస్తానన్నాడు. అంటూ వుండగనే ఒకరు రసీదు పుస్తకం అందించి తోచినంత విరాళం రాయుండని అన్నాడు. కేశవయ్య 'కక్కలేక మింగలేక' వెనక పేజీలు తిప్పి చూసి తప్పదన్నట్లు ఇరవై రూపాయలు విరాళం రాసి జేబులో నుంచి తీసి ఇచ్చాడు. రసీదు చించి ఇచ్చి, వాళ్ళు ముందుకు వెళ్ళిపోయారు.

కేశవయ్య మనసునిండా అసహ్యం ముసురుకోసాగింది. బజారుకు వచ్చినవేళ మంచిది కాదనుకొని త్వరగా ఇల్లు చేరుకోవాలనుకున్నాడు. భార్యాబిడ్డలు చెప్పిన పండుగ సరుకుల లిస్టు జ్ఞప్తికొచ్చింది. యాక్స్ టైలర్ దగ్గరికి వెళ్ళి అల్లునికి కుట్టించిన సఫారీడ్రెస్ ఇప్పించుకొని, టైలర్ మహాశయునికి రెండువందల రూపాయలు కూలి చెల్లించేసరికి తల తిరిగిపోయింది. గ్లాసునిండా, మంచినీళ్ళు ఇప్పించుకొని గుటగుటా తాగేసి బయటకి వచ్చి సైకిల్ తొక్కే వోపిక లేక తోసుకుంటూ నడవసాగాడు.

సరుకుల లిస్టు శీనయ్య సెట్టికిచ్చి ముందు నెలలో తీసుకున్న సరుకుల బాకీకిగాను మూడు వందలు కట్టి జమ రాయించాడు. లిస్టు ప్రకారం శీనయ్య సరుకులన్నీ 'పొట్లాలు కట్టి' సిద్ధం చేసేలోగా కేశవయ్య కూరగాయల మార్కెట్టు దగ్గరికెళ్ళి వచ్చాడు. సరుకుల పట్టిలోని మొత్తం మున్నూరు రూపాయలు దాటింది. 'పట్టీని' ఎగాదిగా చూస్తూ రేట్లన్నీ ఎక్కువగా వేశారని అడిగాడు కేశవయ్య. దానికి జవాబుగా పెద్ద లెక్చరిచ్చాడు శీనయ్య. అంతోఇంతో లాభం లేకుండా ఎవరూ వ్యాపారం చేయలేరన్నాడు లాభం ముసుగులో అడుక్కుతినడం ఎంతబాగుందో అనుకున్నాడు కేశవయ్య.

సైకిల్ బరువుగా ఇంటిదారి పట్టింది. దూరంగా పులివేషగాళ్ళూ వాళ్ళ వెనక రాజకీయ నాయకులూ వస్తున్నారు. సంగతేమిటని యెదురుగా వస్తున్న మనిషిని అడిగాడు కేశవయ్య. రెండ్రోజుల్లో జరగబోయే బై ఎలెక్షన్‌కు ఓట్లు అడుక్కుంటున్నారని చెప్పాడతడు. ఆ మాట వినగానే మౌనంగా పిచ్చివానిలా నవ్వుకుంటూ, 'అడుక్కు తినడాలు ఎన్నోరకాలు. బహుశా తన వంటి ఉపాధ్యాయుడు మొదలుకొని దేశంలో రైతు తప్ప, తక్కినవాళ్ళందరూ అడుక్కుతినే వాళ్ళేనేమో! అయితే అందరికంటే ఈ ఓట్లు అడుక్కునేవాళ్ళ వల్లనే చాలా ప్రమాదం' అనుకున్నాడు కేశవయ్య.

ఇంటి దరిదాపులకు చేరుకుంది సైకిలు. మనసులో లెక్కలు వేసుకుంటూ జేబులో చేయి పెట్టి చూసుకున్నాడు కేశవయ్య. ఐదు రూపాయలు మాత్రమే మిగిలివుంది. పెద్దకొడుకు రాసిన జాబు జేబులో నుంచి నిక్కినిక్కి చూస్తూ వుంటే దిగులుగా ఇంటి దగ్గరికి చేరుకున్నాడతడు. చిన్నకొడుకూ, చిన్నకూతురూ చెప్పిన వస్తువులు తీసుకురాలేదు. మనసు నిండా కొరతగా వుంది. మిగిలిన ఐదురూపాయలూ వాళ్ళ చేతుల్లో పెట్టి నచ్చజెప్పాలనుకున్నాడు అనుకుంటూ సైకిల్ దిగాడు. 'తల్లీ, ఇంతన్నముంటే పెట్టమ్మా' ఇంటిముందు వొక ముసలివాడు అడుక్కుంటున్నాడు. 'పోయిరా పోయిరా' అంటూ స్వప్న కసురుకుంటూ వుంది. ఆ ముసలివాడు మళ్ళీమళ్ళీ దీనంగా అడుగుతున్నాడు. అతని ముఖంలో గుండెల్ని పిండగలిగినంత ఆవేదన ముసురుకొని వుంది. ఆ బిచ్చగాణ్ణి చూడగానే ట్రెజరీ వాళ్ళూ, పోలీసువాళ్ళూ, కరెంటువాళ్ళూ, దేవుని భక్తులూ రాజకీయనాయకులూ అందరూ కేశవయ్యకు గుర్తుకొచ్చారు. అతని పెదవుల మీద కాసేపు వికృతమయిన నవ్వు మెదిలాడింది. వెంటనే అతడు జేబులో మిగిలున్న ఐదురూపాయలూ తీసి ఆ బిచ్చగాని దోసిట్లో వేశాడు. వాడు మాటలు రానివాడై ఆనందంతో మొక్కుతూ ఇంకెక్కడా అడుక్కోనకుండా వెళ్ళిపోయాడు. వాని ముఖంలో కనిపించిన ఆనందమూ, తృప్తీ, ఇంతదాకా అడుక్కున్న వాళ్ళ ముఖాల్లో మచ్చుకయినా కేశవయ్యకు కనిపించలేదు. *